


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

**ఆదిలాబాద్**

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 17 జూన్ 2025 పేజీలు 07


# రైతు నేస్తంతో

## రైతులకు మరింత చేరువలో ప్రభుత్వం

**- 9 రోజులలో రైతుభరోసా ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత చేరువ అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్లోని రాజేంద్రనగర్ లో గల ప్రొ? జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాదారులతో కలిసి పర్చువల్ విధానం ద్వారా రైతు నేస్తం - రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అభికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని - వేయి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అనుసందానం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్.. ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకువలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, నిరుపేడ రేషనార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఒక సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వద్దు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని, అన్ని రంగాలను ఒక్కొక్కడిగా సరిదిద్దుతున్నామని అన్నారు. 18 నెలల కాలంలో వ్యవసారంగంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, పామాయిల్ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని, పంట సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఒదని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా సంత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనప్పు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన గల రైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూధారతి నూతన ఆర్.ఓ.ఆర్. రబ్దంలో రెవెన్యూ సదస్సులు ద్వారా గ్రామగ్రామన నెలకొన్న రూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కులగణన, ఎస్.సి. వర్గీకరణ అమలు చేయడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 60 వేల నుంది నిరుద్యోగ యువతకు ఒకే ఏడాదిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతు నేస్తం ద్వారా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని, దూపాలానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, హాజీపూర్ తహశిల్దార్ శ్రీనివాసపు దేశ్పాండీ, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మముని, ఆత్మ చైర్మన్ మురళి,



సంచాలకులు కుమార్ యాదవ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామారావు, అభ్యదయ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్లు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు నేస్తం పథకంలో




శాస్త్రవేత్తల ద్వారా నేరుగా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,స్యూ మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రాథోడ్ డబ్లి తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామానికి చెందిన నందిపేట రాజయ్య తాను దివ్యాంగుడిని అని, తనకు 3 చక్రాల బండి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణంలోని నజురుల్ నగర్ 2వ క్యాంపుకు చెందిన సుమ మల్లిక తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం జైత్ పూర్ కు చెందిన గోలే వెంకట్రావు తనకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం ఇచ్చారని, జాబితాలో పేరు లేదని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ తెగలు పర్ధాన్ కులమునకు చెందిన రైతులు తాము సాగు చేసిన భూమిని ఇతరులు ఆక్రమించినందున తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం స లలుగుపల్లి గ్రామానికి చెందిన నిట్లూరి పార్వతి తనకు తాటిపల్లి శివారులో దళిత బస్తీలో ఇచ్చిన భూమిని కొలతలు చేసి హద్దులు నిర్ణయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం జక్కులపల్లి గ్రామానికి చెందిన కూలీలు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ గ్రామానికి చెందిన అమీనా బేగం తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, జిల్లా అధికారులు తమ శాఖల పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీలలోని నర్సరీలు, అటవీశాఖ నర్సరీలలో లక్ష్యసాధనకు అనుగుణంగా మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అధికారులు సమన్వయంతో కృషిచేసి లక్ష సాధన దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 17 జూన్ 2025

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.





మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట్ల పోషం సారంగపల్లి గ్రామ శివారులో తన తండ్రి పేరిట గల భూమిని సర్వే చేయించి భూ భారతి ఆన్ లైన్ రికార్డులలో తన పేరు నమోదు చేసి పట్టాదారు వాస పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరటి మల్లేష్ తన తల్లి లేబర్ కార్డు కలిగి ఉండి అనారోగ్య కారణంగా మరణించిందని, తన తల్లికి సంబంధించిన ఉపాధి కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన ముల్కల్ల ప్రభాకర్ కొనకల్ గ్రామ శివారులోని ఊర చెరువు భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం రామారావు పేట గ్రామానికి చెందిన నూతి శ్రీహరి తనకు సదరం మెడికల్ సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన లగిశెట్టి కమలాకర్ తనకు వారసత్వంగా సంక్రమించిన గ్రామ శివారులోని భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున భూమి కొలతలు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన పరకాల అపర్ణ కె. కె. ఓపెన్ కాస్ట్ లో ఆర్ అండ్ ఆర్ దుబ్బగూడెం, పెద్దనపల్లి శివారులో నిర్వాసితులకు కేటాయించిన ప్లాటు, ప్యాకేజీలో అర్హత గల తనకు వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్ద గ్రామానికి చెందిన మేడం వజ్రమ్మ ఒంటరి మహిళ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: సమస్యల పరిష్కారానికి రైతునేస్తం కేంద్రాలు కీలకంగా పనిచేయనున్నాయి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి జూన్ 16, సూర్య మేజర్ న్యూస్.**

రైతుల సంక్షేమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి రైతునేస్తం కేంద్రాలు కీలకంగా పనిచేయనున్నాయని జిల్లా



కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిర్మల్ గ్రామీణ మండలంలోని చిట్యాల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. పంటల సాగు, పెట్టుబడులపై వచ్చే భారం తగ్గించేందుకు రైతు భరోసా పథకాన్ని నేటి నుంచే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లకు అనుమతులు మంజూరు చేశామని, గృహ నిర్మాణానికి సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు తక్షణమే అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివాదాస్పద భూములపై స్పష్టత ఇవ్వడంలో ఈ సదస్సులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ జూన్ 16,సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో



జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి ఆయా మండలాల నుండి వచ్చిన 104 దరఖాస్తులను అర్జీదారుల నుండి స్వీకరించి ఆయా శాఖలకు సంబంధించిన సంబంధిత అధికారులకు వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు.అలాగే ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వచ్చే వారం లోగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ప్రజావాణిలో ఆర్ డి ఒ వినోద్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, వేగంగా పరిష్కరించాలలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ జూన్ 16, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితిపై శాఖల వారీగా సమీక్షించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మోడీ 11 సంవత్సరాల

## సుపరిపాలన పై ఎగ్జిబిషన్

**మంచిర్యాల టౌన్, జూన్ 16,సూర్య మేజర్ న్యూస్:**

దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేత్రుత్వంలో 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన మంచిర్యాల బిజెపి జిల్లా కార్యాలయంలొ జరిగిన మీడియా సమావేశంలొ ముఖ్య అతిధిగా వెరబెల్లి రఘునాథ్ పాలుగోన్నారు.అనంతరం నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సూపరిపాలన సందర్బంగా జిల్లా కార్యాలయంలొ ఎగ్జిబిషన్ ప్రారంభించారు.ఈ సందర్బంగా వెంకటేశ్వర్ గౌడ్,రఘునాథ్ మాట్లాడుతూ ప్రపంచ దృష్టి భారత దేశం వైపు ఆకర్శించే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పరిపాలన జరిగింది అని అన్నారు. జీ 20లొ భారత దేశం ప్రముఖ స్థానంలో గౌరవ అందుకునే స్థాయికి ఎదిగింది అని గుర్తు చేశారు.ఆర్ధిక రంగంలో, సామజిక రంగంలో,రవాణ వ్యవస్థ,రైతులు, మహిళలు,అనేక విధాలుగా,అన్ని



రంగాల్లో నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. నరేంద్ర మోదీ పాలనకు ముందు భారత దేశంలో కాంగ్రెస్ పాలనలో అవినీతి కూడిన పాలనా జరిగింది అన్నారు.నరేంద్ర మోదీ పరిపానాలో ఒక్క అవినీతి కూడా లేకుండా దేశ ప్రజలకు సేవ చేస్తూ దేశాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే నిధుల్లో 85 శాతం అవినీతి చేతుల్లో ఉంటే కేవలం 15 శాతం మాత్రమే ప్రజలకు చెందేది అని గుర్తు చేశారు.కానీ నరేంద్ర మోడీ పరిపాలనలో నేరుగా లబ్ధిదారుకు మాత్రమే లబ్ధి చేరుతుందని గుర్తు చేశారు.44 లక్షల కోట్ల రూపాయలు మధ్య వర్తులు లేకుండా లబ్ధిదారుల ఖాతాలకు వెళ్లడం జరిగింది అన్నారు.దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ పైనకు తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోడీది అన్నారు.ప్రపంచంలోనే నాలుగోవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోడీది అన్నారు.భద్రత విషయంలో మొన్న జరిగిన పెహల్గామ్ దాడికి ప్రతి చర్యగా ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ కి బుద్ధి చెప్పిన తీరు వాడినా మిస్సల్స్ అద్భుతం అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ విషయంలో భ్రమ్మోస్ మిస్సాయిల్ పాకిస్థాన్ కి చుక్కలు చూపించిన విషయాన్ని



పాకిస్తాన్ అధ్యక్షులే స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.కానీ మన భారతదేశంలో ఉంటున్న కొందరు రాజకీయ నాయకులు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ భారతదేశాన్ని,సైనిక దళాలను,మన దేశ నాయకత్వాన్ని చులకన చేస్తూ మాట్లాడడం జరుగుతుంది అన్నారు.అలా ప్రవర్తించే ప్రవర్తనని దేశద్రోహం అని భారతీయ జనతా పార్టీ ఖండిస్తుంది అన్నారు. సాంస్కృతిక పునర్జీవన విషయంలో కూడా భారతదేశం అభివృద్ధి చెందింది అని వందల సంవత్సరాలుగా గుడి లేని రామునికి భవ్యమైన గుడి కట్టించిన ఘనత నరేంద్ర మోడీ ది అని గుర్తు చేశారు.ప్రపంచ దేశాలన్నీ నరేంద్ర మోడీ వలన జూన్ 21వ తేది నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. ముస్లింలకు సంబంధించిన త్రిబుల్ తలాక్ విషయంలో గానీ,పౌరసత్వానికి సంబంధించిన సి ఏ ఏ విషయంలో గానీ నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు ప్రపంచం దేశాలన్నీ భారత్ వైపు చూసే విధంగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉయ్యాల ఎమాజి,జిల్లా ప్రధాన కార్యదర్శులు పట్టి వెంకటకృష్ణ,దుర్గం అశోక్,పురుషోత్తం జాజు,పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణమూర్తి,ఆకుల అశోక్ వర్ధన్, రాపర్తి వెంకటేశ్వర్లు,కార్యక్రమం కన్వీనర్ వెంకటేశ్వరరావు,కో కన్వీనర్లు శ్రీకృష్ణదేవరాయలు,బండి మల్లికార్జున్,జాడి తిరుపతి,జోగుల శ్రీదేవి,తోట మల్లికార్జున్, అక్కల రమేష్,రాచర్ల సంతోష్,మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటాం

**– సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**నస్పూర్, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. సోమవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా కృషి




చేస్తుందని అన్నారు. సీపీఐ మండల మహాసభ ఘనంగా నిర్వహించామని,జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నామని అన్నారు. అందులో మండల కార్యదర్శిగా జోగుల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా లింగం రవిని, కోశాధికారి మిర్యాల రాజేశ్వరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని అన్నారు. అలాగే సీసీసీ కార్నర్ లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ ఏర్పాటు చేసి మరుగుదొడ్ల నిర్మించాలని, నూతన బొగ్గు గనులు తీసుకురావాలని, కాంట్రాక్ట్ కార్మికులపై అధికారుల ఒత్తిడి తగ్గించాలని, సింగరేణిలో సొంతింటి పథకం, అమలు చేయటానికి ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, లింగం రవి, కార్నూరి నగేష్, రాజేశ్వరరావు, అఫ్రోజ్ ఖాన్, బొద్దు లచ్చన్న, పూజారి రామన్న, దొడ్డిపట్ల రవీందర్, వేముల సంతోష్, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జన్మదిన వేడుకలు

**నేరడిగొండ . జూన్ 16 సూర్య మేజర్ న్యూస్:**



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే నివాసంలో వైభవంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. బోథ్ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా మండలంలోని నాయకులు ముందుగా కేక్ నాయకులకు తినిపించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, వి డి సి చైర్మన్ రవీందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పందిరి, మండల కన్వీనర్ శివారెడ్డి, డాక్టర్ జహీర్, సంతోష్, ఘనంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం రిమ్స్ లో రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలి

**నేరడిగొండ జూన్ 16 సూర్య మేజర్ న్యూస్:**

వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సద్దాం అన్నారు. మండలంలోని సవర్గం గ్రామంలో సోమవారం



నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సద్దాం, ఎంపీడీవో రాజు వీర్ ఈ మెడికల్ క్యాంపులో మాట్లాడారు ప్రజలు చుట్టుపక్కల పరిశుభ్రతంగా ఉంచుకోవాలని గుంతలలో మురుగునీరు ఉండకూడదని అన్నారు పాత్రలో నీళ్ల ఉంచరాదని తెలియజేశారు చుట్టుపక్కల వాతావరం పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావాలని అన్నారు. ఈ క్యాంపులో ప్రజలు హెల్త్ సిబ్బంది డాక్టరు తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రైతు భరోసా నాటకం: ఎమ్మెల్యే పాల్వాయి

**కాగజ్నగర్, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

> మూడు విడతల రైతు భరోసాను ఎగ్గొట్టి నాలుగో విడత రైతు భరోసా ఇచ్చి కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుంది.
>
> –సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు విమర్శ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నవంబర్ 2023 నుంచి నేటి వరకూ నాలుగు విడతల రైతు భరోసాను రైతు సోదరులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం ప్రతి విడత రూ.7500 లు చొప్పున రూ.30 వేలు ప్రతి



ఎకరానికి ఇవ్వాల్సి ఉండేదని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఇప్పటివరకు మూడు విడతల రైతు భరోసా ఎగ్గొట్టి నాలుగో విడత 6 వేల రూపాయలు నేటి నుంచి రైతుల అకౌంట్లో వేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఇప్పుడు రైతు భరోసా ఇచ్చి రైతాంగాన్ని మభ్యపుచ్చాలనే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించాలని, ఎక్కడికి అక్కడ రైతు వేదికల్లో అధికారులను మరియు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్షం తరఫున తాను వానాకాలం రైతు భరోసా విడుదల కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## చదువు ముసుగులో ప్రయివేట్ స్కూల్స్ దోపిడి

**– బి ఆర్ ఎస్ వి.**

**– పట్టించుకోని విద్యా శాఖ అధికారులు**

**కాగజ్నగర్, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

2025 విద్యా సంవత్సరం ఆరంభం నుంచే స్థానిక ప్రైవేట్ పాఠశాలలతో బుక్ స్టాల్ నిర్వాహకులు, బట్టల షాప్ నిర్వాహకులు, కుమ్మక్కై, అధిక ధరలకు బుక్కులు, నాసిరకం దుస్తులు విక్రయాలు జరుపుతున్నారు, అధిక మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తు, సీ.బి ఎస్. సి.పేరు చెప్పి, క్వాలిఫైడ్ లేని అర్హత లేని టీచర్లను పెట్టి విద్య వ్యవస్థను నడిపిస్తున్నారు, పాఠశాలలో చూస్తే కనీస అవసరాలు, మరుగు దొడ్లు, ఫ్యాన్లు, సరిపడా గ్రౌండ్, పర్మిషన్ లేని పాఠశాల లు కూడ ఉన్నాయి, ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా




ఇస్తాను సారాంగా నిర్వహించడం గమనార్హం, ఇకనైనా విద్య శాఖ అధికారులు, పాఠశాలల దోపిడీ పై దృష్టి సారించలి, పేద విద్యార్థులకు ప్రయివేట్ పాఠశాలలో విద్య అందని ద్రాక్ష లాగా మరే ప్రమాదం ఉంది. త్వరలో అధిక ఫీజ్ల విషయంలో జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్ల సందర్శన ఉండబోతుంది అని సిర్పూర్ కాగజనగర్ బి.ఆర్.ఎస్.వి. విద్యార్థి విభాగం కమిటీ తెలిపింది.

## రోడ్డు బాగు చేపిస్తూ ప్రజల కష్టాలు తీరుస్తున్న పోలీసులు

**కాగజ్నగర్, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్.పి పాటిల్ కాంతిలాల్ సుభాష్



ఆదేశాల మేరకు కాగజనగర్ డీఎస్పీ రామానుజం పర్యవేక్షణలో కాగజనగర్ రూరల్ సీఐ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో దహెగాం ఎస్సై విక్రమ్ ఒక జెసిబి, 20 ట్రాక్టర్లతో పెంచికల్పేట ఎక్స్ రోడ్ నుంచి దహెగాం విలేజ్ వరకు రోడ్డు మరమ్మత్తులు చేపిస్తున్నారు. పోలీసులు మీ కోసం కార్యక్రమం లో భాగంగా ఇందులో ఎస్ఐ విక్రమ్, ఏఎస్ఐ ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ ఉత్తమ్, పోలీసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు భూమి పూజ

**దస్తురాబాద్, జూన్ 16 సూర్య మేజర్ న్యూస్:**

మండలం లోని రాంపూర్ గ్రామంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు స్థానిక పంచాయతీ కార్యదర్శి అనిల్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమిపూజ లు నిర్వహించి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్,నాగరాజు,గోపి,తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.



## మునీర్ పేరిట అవార్డులు అందించి విగ్రహం ఏర్పాటు చేయాలి

**– సీ అండ్ ఎండి ని కోరిన రివల్యూషన్ యూత్**

మందమర్రి, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:

సీనియర్ పాత్రికేయులు దివంగత మునీర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, అలాగే గని కార్మికులకు అందించే అవార్డులు మునీర్ పేరిట అందించాలనీ మందమర్రి రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అనిల్ భగత్, ఉపాధ్యక్షుడు అక్బర్ లు కోరుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ సిఎండిని బలరాం నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సిఎండి ని కలిసి వినతి పత్రం అందించిన అనంతరం వారు



మాట్లాడుతూ కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యల పై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం అందించాలని కోరామని తెలిపారు. మునీర్ మృతి సమాజానికి తీరని లోటు అని, మునీర్ విగ్రహం ఏర్పాటు కోసం త్వరలో కోల్ బెల్ట్ లో మునీర్ అభిమానులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు జర్నలిస్టులు అనిల్ భగత్, అక్బర్ లు తెలిపారు. బండ కింద బ్రతుకులకు బరోసా ఇచ్చిన మునీర్ మృతి నల్ల నేలకు తీరని లోటు అని సింగరేణి చరిత్రలో మునీర్ ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచి ఉంటారని, సీనియర్ పాత్రికేయులు మునీర్ జర్నలిస్టులకు ఆదర్శం అని బలరాం నాయక్ అన్నారు. సీ అండ్ ఎండి నీ కలిసిన వారిలో ప్రవీణ్, సాయి, దీపక్, జాఫర్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉత్పత్తి సాధ్యమవుతుంది

**మందమర్రి, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**



ఉద్యోగులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సింగరేణి సంస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధ్యమవుతుందని ఏరియా జీఎం జి దేవేందర్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆధ్వర్యంలో ఏరియాలోని జీఎం కార్యాలయంలో సోమవారం యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జీఎం జి దేవేందర్ పాల్గొని యోగ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ దైనందిన జీవితంలో ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించి యోగ సాధన చేయాలని తద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటీ పెరగడంతోపాటు ఇన్ఫెక్షన్స్ సోకకుండా ఆరోగ్యంగా ఉంటామని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి ఉద్యోగులు యోగా సాధన చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని జీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయుసి ప్రక్టర్ కమిటీ మెంబర్ సివి రమణ, సివిల్ డిజిఎం రాము, ఐఈడి ఎస్ఈ కె కిరణ్ కుమార్, డివైపిఎం ఆసిఫ్, అటవీ అధికారి రమణారెడ్డి, ఐటి డిప్యూటీ మేనేజర్ రవి, జీఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడు రోజుల్లో ఖాతాల్లోకి రూ.12 వెలు






## రైతు నేస్తం రైతు భరోసా లకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్...

**తలమడుగు జూన్ 16 సూర్య మేజర్ న్యూస్ :**
ఏడు రోజుల్లో రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు పడబోతున్నాయని రైతులు సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం రోజు రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించడం జరిగింది దీనికిగాను తలమడుగు మండలంలోని సుంకిడి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ను ఏవో ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరు కావడం జరిగింది. ఆయనను గ్రామస్తులు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులో సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో ప్రారంభించగానే రైతులు హర్షం వ్యక్తం చేశారు. తలమడుగు మండలంలో మండల కేంద్రంతోపాటు సుంకిడి , బరంపూర్ గ్రామ రైతు వేదికలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎంతగానో ఆలోచించి రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని దీనికి జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి ఎంతో ఉత్తమమైన శాస్త్రవేత్తలతో రైతులతో మాట్లాడి పంటకు కావలసిన అవగాహన కల్పిస్తూ ఏ కాలంలో ఏ పని చేయాలి పంట దిగుబడి ఎలా రావాలి రైతులు అధిక సంఖ్యలో ఎలా ఆర్థికంగా పంట ద్వారా అభివృద్ధి కావాలో వారు మార్గ నిర్దేశం చేస్తారని అన్నారు. ఇలాంటి పథకం రావడం హర్షణీయమని రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు. రైతులకు మరో శుభవార్త కూడా ప్రభుత్వం చెప్పడం జరిగింది మరో ఏడు రోజుల్లో రైతుల ఖాతాల్లో ఎక్కరుకి రూ.12 వేల చొప్పున డబ్బులు పడతాయని రైతులకు ఎలాంటి సమస్య లేకుండా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. వర్షాకాలంలో కరెంటు కు దూరంగా ఉండాలని పంట చేన్లలో మోటర్లకు వైర్లకు దూరంగా ఉండాలని ఏమైనా సమస్య వచ్చిన వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి, ఏఈఓ, మాజీ జెడ్పీటీసి గోక గణేష్ రెడ్డి , నాయకులు రాజేశ్వర్, వెంకన్న యాదవ్, అశోక్ , నరసింహులు, గ్రామస్తులు రైతులు తదితరులు ఉన్నారు.

## తోటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు



**కాసిపేట, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్ :**
తోటి స్నేహితుడు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచారు తనతో పదో తరగతి చదివిన స్నేహితులు. కాసిపేట మండలంలోని కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన గోపి సందీప్ కుమార్ గత నెలలో మృతి చెందాడు. దీంతో నాటి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అంతా కలిసి జమ చేసిన రూ. 20 వేల నగదును మృతి చెందిన స్నేహితుడి కూతురుపై సుకన్య ఎకౌంట్లో జమ చేశారు. అనంతరం హెచ్ఎం సాంబమూర్తి చేతుల మీదుగా అకౌంట్ ఖాతాను అందించారు. మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.

## సెల్ ఫోన్ దొంగతనానికి యత్నించిన వ్యక్తి అరెస్ట్




**- అదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్**

**ఆదిలాబాద్ ప్రతినిధి, జూన్16 సూర్య మేజర్ న్యూస్ :**
ఆదిలాబాద్ పట్టణంలో సెల్ ఫోన్ ను దొంగతనం చేసే ప్రయత్నం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. వారు వివరాల ప్రకారం, ఆదివారం సాయంత్రం 6:30 గంటల సమయంలో ఎన్టీఆర్ కూడలి ప్రదేశంలో ఫిర్యాదు దారు ఖందేల్వార్ రాజకుమార్ శర్మ, సంజయ్ నగర్ అను వ్యక్తి ఫిర్యాదు జేబులో నుండి సెల్ ఫోను లాక్ కొనడానికి ప్రయత్నించిన సమయంలో ఫిర్యాదుదారు వెంటనే అప్రమత్తమై నిందితుడిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే పారిపోవడానికి ప్రయత్నిం చేశారన్నారు. వెంటనే ఫిర్యాదుదారు స్థానికులు వెంబడించి పట్టుకొని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందన్నారు.దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసి, సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. నిందితుడి చిలుకూరి లక్ష్మి నగర్ కాలనీకి చెందిన షారుక్ ఖాన్ గా గుర్తించినట్లు తెలిపారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా దాగం మల్లేష్

**మంచిర్యాల (కాసిపేట) జూన్ 16, సూర్య మేజర్ న్యూస్ :**
సిపిఐ మండల కార్యదర్శిగా దాగం మల్లేష్ ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ కాసిపేట మండలం 5 వ మహాసభను సోమగూడెంలో నిర్వహించారు. మహాసభల సందర్భంగా దుర్గం పోషం జెండాను, అమరవీరుల స్థూపాన్ని దాగం రాజలింగు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి



రామడుగు లక్ష్మణ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీని 21 మంది కౌన్సిల్ సభ్యులు, 9 మంది కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శిగా దాగం మల్లేష్, సహాయ కార్యదర్శులుగా గట్టు సర్వేశం, దుర్గం సుధాకర్, కోశాధికారిగా పులి శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ నూతన కమిటీ మండల ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని అన్నారు. ఈ నెల 21 వ తేదీన మంచిర్యాలలో జరిగే బహిరంగ సభకు భారీ ఎత్తున హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సమితి అధ్యక్షుడు రేగుంట చంద్రశేఖర్, బొంతల లక్ష్మీనారాయణ, దాడి గట్టయ్య, కురిసింగ హనుమంతు,రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## మలేషియా నుండి లింగాపూర్ చేరుకున్న గల్ఫ్ బాధితులు

**కడెం,జూన్ 16,సూర్యమేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్, దస్తురాబాద్ మండలంలోని మున్యాల గ్రామాలకు చెందిన ఆరుగురు అక్రమ ఆయుధాల నిరోధక చట్టం కింద మలేషియాలో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే ,అయితే వారి కుటుంబ సభ్యులు ఖానాపూర్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ను కలిసి వారిని ఎలాగైనా ఇండియాకు తీసుకురావాలని కోరగా, ఇటీవల ఆయన చొరవతో ఆరుగురు నుండి ముగ్గురు మలేషియా నుండి లింగాపూర్



గ్రామానికి కొద్ది రోజుల క్రితం చేరుకున్నారు.అక్కడే ఉన్న మరో ముగ్గురు రాచకొండ నరేష్, గుండ శ్రీనివాస్, మున్యాల గ్రామానికి చెందిన రవీందర్ లు మూడు రోజుల క్రితం విడుదలై స్వగ్రామమైన లింగాపూర్ కు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులను జైలు నుంచి విడి పించేందుకు జాన్సన్ నాయక్ తీసుకున్న చొరవను వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు అభినందిస్తున్నారు. తమను ఇంటికి చేర్చడంలో జాన్సన్ నాయక్ చూపిన కృషి మరిచిపోలేనిదని, తమకు మరో జన్మనిచ్చినంతగా ఆనందంగా ఉందని , అతి త్వరలో జాన్సన్ నాయక్ ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతాము అని అన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన

**వాంకిడి జూన్ 16 సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని ఖమాన గ్రామంలో డిప్యూటి పారా మెడికల్ ఆఫీసర్ శ్యాంలాల్, కన్సెలర్ రాజేందర్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యాదిగ్రస్తులను పరీక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యాది బారిన పడిన వారు వైద్యుల సలహాలతో క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని, లేకపోతే అంగ వైకల్యానికి దారి తీస్తుందని తెలిపారు. శరీరంపై ఎలాంటి మచ్చలు ఉన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డెమో పెందుర్ రవిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.



# 5 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**వాంకిడి జూన్ 16,సూర్య మేజర్ న్యూస్**



వాంకిడి ద్వీచక్ర వాహానంలో అక్రమంగా తరలిస్తున్న 5 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బంబార గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు వస్తున్న ఎమోచ్ 34 ఏహెచ్ 0391 నంబరు గల ద్వీచక్రవాహానాన్ని తనిఖీ చేయగ 5కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడ్డాయి. నిందితుడు మహారాష్ట్రలోని రాజూర తాలూక సుడక్పల్లి గ్రామానికి చెందిన మడావి మోతిరాంను అదుపులోకి తీసుకున్నారు. మండల వ్యవసాయ అధికారి గోపికాంత్ సమక్షంలో పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో ఏఎస్సై పోషెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపాటుపై లఘు చిత్రం లోగో ఆవిష్కరించిన ,,,,,,,కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ జూన్ 16,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యం లో సారధి కళాకారులచే పిడుగు పాటు కు గురి కాకుండా తగు జాగ్రత్తలు పై లఘు చిత్రం లోగో ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,డీపీఆర్ఒ తిరుమల. ఈ సందర్భంగా ఇటీవలే పిడుగుపాటుకు జిల్లాలో పలువురు మృతిచెందిన సంఘటన చోటు చేసుకున్న నేపథ్యం లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఆర్ఒ ఆద్వర్యం లో సాంస్కృతిక సారధి కళాకారులచే రూపొందించిన లఘు చిత్రం కలెక్టర్ చేతుల మీదుగా లోగో ను ఆవిష్కరించడం జరిగింది.జిల్లా ప్రజలు పిడుగు పడే సమయాల్లో జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని పిడుగుపాటుకు




చెట్లకింద పిడుగు మనమీద పడకుండా బైటకు వెళ్లక పోవడమే మంచిదని మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు.లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదు.చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదు:పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలి.నీటిలో ఉండకూడదు:ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదు.భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలి:పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం తక్కువగా పడే అవకాశం ఉంటుంది. ముడుచుకుని కూర్చోవాలి:మోకాళ్లపై చేతులు,తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ఈ సందర్భంగా ఎక్కువగా ఈ పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే భవన కార్మికులు,నీటి గొట్టాలు బిగించే వారు , విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు,వాహనదారులు,పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని పైన తెలిపిన కొన్ని జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు.

## పెళ్లి పేరుతో మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తి అరెస్ట్

**జన్నారం, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్ :** పెళ్లి పేరుతో మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసిన జన్నారం మండలానికి చెందిన మోతే అర్జున్ ను అరెస్టు చేసి లక్షెట్టిపేట కోర్టులో హాజరు




పరచడం జరిగిందని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష సోమవారం తెలిపారు. తమ కూతురు గత కొన్ని రోజులుగా కనపడటం లేదని తల్లి ఈనెల 1న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టి మోతే అర్జున్ ను అరెస్టు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మైనర్ బాలికను మాయమాటలు చెప్పి హైదరాబాదుకు తీసుకెళ్లి శారీరకంగా వాడుకొని, కిడ్నాప్ చేసి, రేప్ చేశాడని ఎస్ఐ అనూష తెలిపారు. ఈ కేసులో మోతే అర్జున్ ను అరెస్టు చేసి లక్షెట్టిపేట కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధిస్తూ జైలుకు పంపించారని ఆమె తెలిపారు. నిందితునిపై పోక్సో మరియు పలు రకాల సెక్షన్ల కింద అరెస్టు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం ఎస్సై గొల్లపల్లి అనూష మాట్లాడుతూ మహిళలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, మైనర్ బాలికలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రేమ పేరుతో మైనర్ బాలికలను ఎవరైనా వేధిస్తే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని, అలాంటి వారిపై కఠినమైన సెక్షన్లు విధించి జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# సింగరేణి అధికారులకు పీఆర్పి చెల్లింపుకు మోక్షం ఎప్పుడు

### - సిఎంఓఏ ఆధ్వర్యంలో జిఎం కు వినతి

**మందమర్రి,జూన్ 16,సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పే (పీఆర్పి) ను జాప్యం చేయకుండా సంస్థ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పిఆర్పిని తక్షణమే చెల్లించాలని చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జిఎం జి దేవేందర్ కు వినతి పత్రం సమర్పించారు. సింగరేణి సంస్థ సి అండ్ ఎండి బలరాం నాయక్ కు వారి సమస్యను చేరవేసి, పరిష్కరించే దిశగా యాజమాన్యం అడుగులు వేయాలని కోరుతూ సిఎంఓఐ అధ్యక్షతన సోమవారం జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ద్వార విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మందమరి ఏరియా సిఎంఓఐ అధ్యక్షుడు ఎస్ రమేష్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో ముందు ఉండే అధికారులకు పిఆర్పి చెల్లింపు ఆలస్యంపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు జీతంలో భాగమైన పిఆర్పి చెల్లింపు విషయంలో జరుగుతున్న జాప్యం మూలాన అధికారులలో అసంతృప్తి నెలకొన్నదని తెలిపారు. అంతేకాకుండా 2022 - 23 సంవత్సరానికి రావలసిన పిఆర్పి చెల్లింపునకు జాప్యానికి కారణాలు ఏమిటో తెలుపాలని, పిఆర్పి చెల్లింపులో ఇకపై జాప్యం జరిగినచో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇకనైనా పిఆర్పిని త్వరగా చెల్లించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డి నాగవర్ధన్, ఆర్ నరేష్, సెక్రటరీ వి సంతోష్ జాయింట్ ట్రెజరీ తోపాటు ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, కేకే ఓసిపి పిఓ ఎం మల్లయ్య, ఏజెంట్ రాంబాబు, శాంతికని పీవో కాదీర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిరికొండ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన అధికారులు

**సిరికొండ ,జూన్ 16 మేజర్ సూర్య న్యూస్:**

సిరికొండ మండలతో పాటు పోచంపల్లి లచింపూర్ (బి)రైతు వేదిక లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1031రైతు వేదికలో రైతు నేస్తం రైతులతో అనుసంధానం అనే ప్రోగ్రామ్ ను ప్రారంభించారు అదేవిధంగా రైతు బరోసా పథకం ను ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులతో పలు జిల్లాలు ఉన్న రైతులతో నేరుగా లైవ్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి సాగు వివరాలు తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి డి ఎల్ పిఓ ప్రణీత, ఎంపిడిఓ రవీందర్, ఎంపివో సంతోష్, ఏఈఓలు ప్రవీణ్, దీపక్,రోషిణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చవాన్ ప్రకాష్, ఆనందరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, కంచం లక్ష్మణ్, షేక్ ఇమామ్, రంజాన్, మాధవ్ పటేల్, సంజీవ్ కిషన్ పటేల్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇంధన్ పల్లి రేంజ్ లో అటవీ అధికారుల శ్రమదానం

**జన్నారం, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్ :** పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా సోమవారం జన్నారం అటవీ డివిజన్ ఇంధన్ పల్లి రేంజ్ ఆవరణలో అటవీ అధికారులు మూకుమ్మడిగా పిచ్చి మొక్కలను తొలగించారు. వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా పేరుకుపోయిన పిచ్చి మొక్కలతో వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ తెలిపారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు రవికుమార్, హనుమంతరావు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**తలమడుగు జూన్ 16 సూర్య మేజర్ న్యూస్:** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పుట్టిన రోజు వేడుకలను తలమడుగు మండల భారత రాష్ట్ర సమితి మండల శాఖ ఆధ్వర్యంలో సాయిలింగి వృద్ధాశ్రమంలో అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పళ్ళు పలహారాలను పార్టీ నాయకులు అందజేశారు. బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి మండల శాఖ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మార్గంలో నడుస్తామని అన్నారు. రానున్న స్థానిక సంస్థలలో అనిల్ జాదవ్ నేతృత్వంలో తలమడుగు మండలంలో ప్రతి గ్రామంలో కారు జోరు తగ్గనివ్వకుండా పనిచేస్తామని ఆయన పేరును నిలబెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్, కిరణ్ కుమార్, కేదారేశ్వర రెడ్డి, సునీత రెడ్డి, అభిరామ్ రెడ్డి, మహేష్, రవికాంత్ యాదవ్, పల్లవి, సతీష్, దేవురావ్, అజయ్, ప్రకాష్ రెడ్డి, గజానంద్, రవి, నర్సింగ్, రామకృష్ణ, మల్లేష్ నాయక్నుల కార్యకర్తలు ఉన్నారు.



# మురుగు నీటికి దారేది...?

**నస్పూర్, జూన్ 16 , సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలోని, కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో వున్న



జాతీయ రహదారి పైన, బొమ్మరిల్లు హోటల్ ప్రక్కన వున్న పైపులైను పగిలి మురుగునీరు రోడ్డుపైకి వస్తున్నది. దీనితో వాహనదారులకు, రోడ్డుపై ఉన్న పలు దుకాణాలకు, పాదాచారులకు, చాలా ఇబ్బందిగా ఉందని, ఆ మురుగునీటి నుంచి తీవ్ర దుర్వాసన వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. పది రోజులు కావస్తున్న ఎవరూ పట్టించుకోవడంలేదని అన్నారు.ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి, రోడ్డుపైకి మురుగునీరు చేరకుండా, చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జన్మదిన వేడుకలు.

**గుడిహత్నూర్:జూన్ 16 మేజర్ సూర్య న్యూస్:**

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. టపాసులు పేల్చిసంబరాలు చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.గుడి, మస్జిద్ ,చర్చలలో ప్రత్యేక పూజలు చేసి అనిల్ జాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండి ఇలాంటి మరిన్ని పుట్టినరోజులు



జరుపుకోవాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు దక్కించుకొని నియోజకవర్గ ప్రజలకి సేవలు చేసి ప్రజల గుండెల్లో నిలిచి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరుమల గౌడ్, రమేష్ జాదవ్,రవి నాయక్, జాదవ్ సునిత,జాదవ్ భీం రావ్, సంజు ముండే, కేంద్రే జ్ఞాను ,షేక్ జమిర్,రాహుల్ ముండే,తెలంగే మాధవ్, ఇమ్రాన్ ఖాన్, గౌస్, దోమకొండ సుధాకర్, సిద్ధార్థ్ ససానే భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**సోన్, జూన్ 16 సూర్య మేజర్ న్యూస్:**

వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సోన్ పి హెచ్ సి వైద్యుడు డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని గాంధీనగర్ లో సోమవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో



సంభవించే డెంగ్యూ,మలేరియా, చికెన్ గున్యా, డయేరియా మొదలగు వ్యాధులు, ప్రభలకుండా గ్రామస్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గాంధీనగర్ గ్రామంలో డ్రై డే కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ జ్వరపీడితులు ఉన్నరా అని సర్వే నిర్వహించి ఇంటిలో ఇంటి ఆవరణలో



నిల్వ ఉన్న నీటిని తొలగించడం చేశారు. డెంగ్యూ దోమల వల్ల కలిగే వ్యాధులు,అలాగే దోమల నిర్మూలనకు తీసుకునే జాగ్రత్తల గురించి,అలాగే పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశు భ్రత గురించి గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ సత్యనారాయణ, హెల్త్ సూపర్ వైజర్ స్వామి, హెల్త్ అసిస్టెంట్ పురుషోత్తం, ఏఎన్ఎం రాజమణి, సోన్ విహెచ్చి సిబ్బంది,ఆశ కార్యకర్తలు,పంచాయతీ సెక్రటరీ సంగీత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### రైతులతో దురుసుగా ప్రవర్తించిన తహసిల్దారుపె

## చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

**సోన్, జూన్ 16 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కద్దాల్ గ్రామానికి చెందిన రైతులతో తాసిల్దార్ మల్లేష్ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు



చేశారు. భూ సమస్యలపై కార్యాలయానికి వెళ్తే నిరక్షరాస్యులైన రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారని అడిగితే ఎవరికైనా ఫిర్యాదు చేసుకోవాలని, ఎక్కువ మాట్లాడితే పట్టా భూములను రెడ్ మార్క్ చేస్తానని హెచ్చరిస్తున్నారని, నాకు ఈ మండలంలో పనిచేయాలని లేదని తాసిల్దార్ అన్నాడని వాపోయారు. వెంటనే సదరు తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు చేస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దస్తురాబాద్, జూన్ 16 సూర్య మేజర్ న్యూస్:**

భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దస్తురాబాద్




మండల తహసీల్దార్ బత్తుల విశ్వాంబర్ కోరారు.నేటి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు,ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చెరువులు,గోదావరి నది పరివాహక ప్రాంతంలో జాలర్లు కానీ, పశువుల కాపర్లు కానీ వెళ్ళకూడదని సూచించడం అయినది.అధికారులు అందరు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు.

## బీసీ సంఘం నాయకునికి ఆత్మీయ సన్మానం

**భైంసా టౌన్,జూన్ 16,సూర్య మేజర్ న్యూస్:**

భైంసా పట్టణంలోనీ ఆర్.అండ్.బి.విశ్రాంతి భవనములో



ముదిరాజుల ముద్దు బిడ్డ,బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.చంద్ర మౌళి బిసి సంఘ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సుంకేట పోశెట్టి,సొప్పరి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ డాక్టర్లను సన్మానించిన అన్న బహుసాటే క్రాంతి సేన బృందం

**భైంసా టౌన్,జూన్ 16,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో సుమన్ టీవీ వారు ఇటీవలే ప్రకటించిన ఉత్తమ డాక్టర్ అవార్డులు అందుకున్న బైంసా ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కాశీనాథ్,ముధోల్ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ ను ముధోల్ నియోజకవర్గం అన్న బహుసాటే క్రాంతి సేన కమిటీ వారు శాలువాతో సన్మానించడం జరిగింది. డాక్టర్లు అందిస్తున్నటువంటి సేవలను గుర్తిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా మరెన్నో అవార్డులు రావాలని అన్న బహుసాటే క్రాంతి



సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భలేరావు తెలపడం జరిగింది.ముధోల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ అందుబాటులో ఉండి వైద్య వృత్తి ద్వారా సేవలందిస్తున్నటువంటి డాక్టర్లకు అన్న బహుసాటే బృందం ప్రత్యేక శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్ఐ చిలిమ్కర్ గంగాధర్,ఉపాధ్యాయులు శంకర్ గోరేఖర్అన్న బహుసాటే క్రాంతి సేన మహిళా అధ్యక్షురాలు బాసునూరే దురుపత్ బాయ్,సినిమా డైరెక్టర్ కొత్తూరు శంకర్,108 టెక్నీషియన్ పూజారి లక్ష్మణ్,అన్న బహుసాటే రాష్ట్ర ఉపాధ్యాక్షుడు చంద్రబాన్ గణపతి,తానూర్ మండల యువ నాయకుడు సాయినాథ్ గాయక్వాడ్ ఝరీ, తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది.

### క్రీడా పాఠశాలలో ప్రవేశానికి

## మండల స్థాయి ఎంపిక పోటీలు

**మందమర్రి, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, హాకీంపేట్, కరీంనగర్ లో గల జిల్లా కేంద్రాలలోని ప్రభుత్వ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయి పోటీలను ఈ నెల 18న పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి దత్తుమూర్తి తెలిపారు. సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రవేశాల కోసం అంతర్జాలంలో దరఖాస్తు చేసుకొని ఉండాలని, దరఖాస్తు ఫారం పోటీలు జరిగే రోజున వెంట తీసుకొని రావాలని సూచించారు. మూడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థత ప్రోగ్రెస్ రిపోర్టు, జనన, ఆధార్, కుల ధృవీకరణ పత్రాలతో ఆదర్శ పాఠశాలలో హాజరు కావాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 2018 సెప్టెంబర్ 1 నుండి 2017 ఆగస్టు 31 వ తారీఖు మధ్య జన్మించిన వారై ఉండాలని, ఎత్తు బరువుతో పాటు ఏడు రకాల శారీరక పరీక్షల్లో 15 మార్కులు పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులు అర్హులని, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన

భీమిని, జూన్ 16 ,సూర్య మేజర్ :

రామగుండం పోలీస్ కమిషనరేట్ బెల్లంపల్లి సబ్ డివిజన్ భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల విద్యార్థులకు సోమవారం భీమిని పోలీసులు వారు ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రత పై గాహన కల్పించారు. విద్యార్థులును ఆర్ అండ్ బీ రోడ్డుపై తీసుకొని వచ్చి రహదారి భద్రత నియమాలను స్వయంగా తెలియజేశారు.ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వారికి తెలియచేసి వారితో ట్రాఫిక్ సిగ్నల్స్ లను చేయించారు . ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ వారితో మాట్లాడుతూ జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డును దాటాలని,ఇంట్లో తల్లితండ్రులకు ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్డు భద్రత నియ మాలను తెలిచేయాలని , రోడ్ల పై సైకిల్ పై ప్రయాణించే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**రామకృష్ణాపూర్, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ, లయన్స్ క్లబ్ ఆఫ్ రామకృష్ణపూర్ వారు సంయుక్తంగా రామకృష్ణపూర్ బి జోన్ లోని శ్రీ లక్ష్మి గణేష్ మండలి మండపం వద్ద 17 వ తేదీ మంగళవారం ఉదయం 8. 30 గంటల నుండి ఉదయం 11.30 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించ బడును అని తెలిపారు, వైద్య శిబిరంలో దగ్గు, దమ్ము, జ్వరం,శ్వాస కోశ వ్యాధులకు పరీక్షలు



నిర్వహించి, ఉచితముగా మందులు అందజేయబడును.కంటి ఆపరేషన్ అవసరమైన వారిని జూన్ 30వ తేదీ సోమవారం నాడు మంచిర్యాల నుండి రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించబడును. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కంటి ఆపరేషన్, ఉచిత భోజనము వసతి కలదు ఈ అవకాశమును రామకృష్ణాపూర్, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగము చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కె రాకేతశ్ రెడ్డి ఛాతి వైద్య నిపుణులు, డాక్టర్ సిహెచ్ అభిషేక్ కంటి వైద్య నిపుణులు, డాక్టర్ కె సుగుణాకర్ రెడ్డి, జిల్లా విజన్ సెక్రటరీ, డి సి ఐ క్యాంప్స్ మోదుంపురం వెంకటేశ్వర్, గాజుల అధ్యక్షులు ఎల్ సి రాజేష్ ఖన్నా, ఆధ్వర్యంలో నిర్వహించబడును అని తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను అప్పగించిన - ఎస్ఐ

భీమిని, జూన్16,సూర్య మేజర్ న్యూస్:

భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ పోగొట్టుకొని ఫిర్యాదు




చేయటంతో ..వారి ఫోన్ ల్లను రికవరీ చేసి బాధితులకు ఎస్ ఐ విజయ్ కుమార్ అందించి నట్లు పోలీసులు ప్రకటన లో తెలిపారు,తెలిపిన వివరాల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనరేట్ బెల్లంపల్లి సబ్ డివిజన్ భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యాక్తు లకు.. చెందిన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకొనగా అట్టీ విషయంలో వారి ఆధార్ కార్డు లను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఈ ఎం ఐ నెంబర్లను తీసుకొని సాంకే తిక త తో మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రేస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ వేసిన వివరాలు తెలుసుకొన్నట్లు తెలిపారు. రామగుండం సైబర్ క్రైమ్ వారి సహాయం తో ఫోన్ లను కొను గొన్నట్లు ప్రకటనలో తెలిపారు.

## బాసర ఘాట్ ఘటనా స్థలాన్ని పరిశీలించిన

### - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

ఆదివారం బాసర గోదావరి లో జరిగిన దుర్ఘటన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించిన తరువాత దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో చర్చించామని భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని పుష్కర స్నానాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. ఇలాంటి సంఘటనలు మరో మారు జరగకుండా చూస్తామని తెలిపినారు. పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేపించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించిటం జరిగింది. గోదావరి నదిలో పడవలు నడిపే వారిని పిలిపించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్పీ స్వయంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అవినాష్ కుమార్ ఐపిఎస్, ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఓసీల కోసమే ఎఫ్‌టీఎల్‌లో మార్పులు



**-రియల్ ఎస్టేట్ కు అండగా ఇరిగేషన్ వ్యవహారం**
**-నెల గడిచిన మట్టి తొలగించని వైనం**
**-ఇటుక బట్టిల పేరుతో రియల్ ఎస్టేట్ కు అండ**
**-కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్**

**లక్షెట్టిపేట, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

"మేం నిజాయితీగా విధులు నిర్వహిస్తున్నాం, ఎటువంటి తప్పిదాలకు



తావివ్వం, చెరువును కంటికి రెప్పలా కాపాడుతాం, లంచం అనే మాటలు మాకు తెలియవు" అని ప్రగాల్బాలు పలికే ఇరిగేషన్ శాఖ అధికారులకు ఇటిక్యాల చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరపడుతున్న కూడా కనిపించడం లేదనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు కట్టుబడి ఉంటే అధికారులు మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రలోభాలకు అమ్ముడుపోతున్నారని మత్స్యకారులు, చెరువు పరిరక్షణ సమితి సభ్యులు మండిపడుతున్నారు. ఎన్నో ఆందోళనలు, వివాదాల మధ్య ఇటీవల చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ధారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సీరియస్‌గా ఇరిగేషన్ అధికారులను ఆదేశించినప్పటికీ "మాకేం పని, మేం చేసేది మేం చేస్తాం" అంటూ ఇరిగేషన్ శాఖ మామూళ్ళ మత్తులో జోగుతోందని, చెరువును పరిరక్షించకుండా ఏండ్లకు ఏండ్లు పలు సాకులు చెప్తూ కబ్జా దారులకు అండగా నిలుస్తోందని అర్థమవుతోంది. గత సెప్టెంబర్ లో ఎఫ్ టీ ఎల్ పరిధిలోని పట్టాదారులకు నోటీసులివ్వాలని స్వయంగా ఇరిగేషన్ డీ ఈ కుమార్ లక్షెట్టిపేట తహసీల్దార్ దిలీప్ కుమార్ కు లెటర్ రాయడం ఇందులో మాకు సరైన అధికారులు లేవు ఆక్రమణ ఉంటే తొలగించండి మేం సహకరిస్తాం అని రెవెన్యూ శాఖపై నెట్టేయడం ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యం ధోరణిని స్పష్టం చేస్తోంది. హద్దులు పెట్టడం మా పని, మ్యాప్ వేసి ఆక్రమణలు తొలగించడం మీ పని అంటూ తప్పించుకోవడంపై జిల్లా కలెక్టర్ సీరియస్ అయినట్టు విశ్వసనీయ సమాచారం.

## ఇటుక బట్టిల పేరుతో రియల్ ఎస్టేట్ కు అండ....

గత నెలలో నామమాత్రపు సీనరేజ్ టాక్స్ చెల్లించి మంచిర్యాలలోని ఇటుక బట్టీలకు చెరువు నల్లమట్టిని తరలించాలని అనుమతి తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఎక్కువ లోతులో మట్టిని తవ్వి కొంతభాగాన్ని మంచిర్యాలకు తరలించారు. ఇక్కడే అసలు కథ ప్రారంభం అయ్యింది. ఇటుక బట్టీలకు తరలించాల్సిన నల్ల మట్టిని తడి పేరుతో ఇదే చెరువులో నిల్వ ఉంచి నెల రోజులు పూర్తయినప్పటికి నేటికీ ఆ మట్టిని తొలగించలేదు.మట్టి తవ్వకాలు, చెరువులో నిల్వ ఉంచడంపై అప్పట్లోనే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ లను సీ పీ ఐ ఏం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు దొండ ప్రభాకర్, మత్స్య కారులతో కలిసి ప్రశ్నించగా, మట్టి తడి ఆరిన తర్వాత తొలగిస్తారని ఎమ్మెల్యే, కలెక్టర్ లు సముదాయించారు కానీ పూర్తి స్థాయిలో ఇప్పటి వరకు మట్టి నిల్వలు అలాగే ఉండటం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఇరిగేషన్ శాఖ వంత పాడుతోందని చెరువు పరిరక్షణ సమితి సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పలు ఫిర్యాదులు కలెక్టర్ దృష్టికి వెళ్లగా, స్థానిక తహసీల్దార్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో కొంత మట్టిని అక్కడి నుంచి పాక్షికంగా తొలగించారు. మట్టి నిల్వలను తొలిగించాల్సిన ఇరిగేషన్ శాఖకు బదులుగా రెవెన్యూ శాఖ నుంచి తహసీల్దార్ దిలీప్ కుమార్ విధులు నిర్వర్తించడం ఇక్కడ గమనార్హం.

## ఏ ఈ ప్రణీత్, డీ ఈ కుమార్ ల పాపమేనా?

నల్ల మట్టి తరలింపులో నిర్లక్ష్యం, కాలువలు కబ్జా అవుతున్నప్పటికీ ఇరిగేషన్ ఏ ఈ ప్రణీత్ పట్టించుకోవడం లేదని చెరువు పరిరక్షణ సమితి కన్వీనర్ సప్ప రవి మండిపడ్డారు. బెల్లంపల్లి నుంచి ఇంచార్జ్ ఏ ఈ ఈ గా ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ లను నిర్ధారించాల్సిన ప్రణీత్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తుండటంతో చెరువు ఆక్రమణ పాపం ఏ ఈ ప్రణీత్ దే నని, అదేవిధంగా డీ ఈ కుమార్ కూడా తప్పుడు నివేదికలు ఇస్తున్నట్లు వీటిపై లోకాయుక్త కోర్ట్ కు వెళుతున్నట్లు మత్స్యకారులు పేర్కొన్నారు. ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ ల నిర్ధారణ విషయంలో ఇప్పటికే డీ ఈ కుమార్ రాసిన సర్వే నంబర్స్ లెటర్ ను ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ ) వ్యతిరేకించడం, నిబంధనలకు ఆ లెటర్ విరుద్ధమని మీడియా కు తెలపడం గమనార్హం. రెవెన్యూ సర్వేయర్ సర్వే చేయకుండానే పలు పట్టాదారుల నంబర్స్ ను ఎలా ఇరిగేషన్ శాఖ అధికారులు ఆ లెటర్ లో పేర్కొన్నారో డీ ఈ కుమార్, ఏ ఈ ప్రణీత్ లకే తెలియాలన్నారు.ఇదిలా ఉండగా, అసలు రహస్యం ఇక్కడే బయట పడింది. ఇప్పటికే ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ ల హద్దులను అప్పటి ఏ ఈ గౌతమ్, డీ ఈ సత్యనారాయణ లు నిర్ధారించినప్పటికీ వాటిని పేపర్ వర్క్ మాత్రం చేయకుండా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. దాంతో ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారుల మధ్య అవగాహనా నేటి చెరువు కబ్జాకు ఆజ్యం పోసినట్టు అయ్యింది. గతంలో జరిగిన విషయాలు తెలియకుండా ఇటీవల ప్రస్తుత ఇరిగేషన్ డీ ఈ కుమార్ గతంలో నిర్ధారించిన ఎఫ్ టీ ఎల్ పరిధిలోకి వచ్చిన పట్టాదారులకు నోటీసులివ్వాలని, ఆక్రమణలు ఉంటే తొలగించాలని ప్రస్తుత తహసీల్దార్ దిలీప్ కుమార్ లెటర్ రాయడంతో ఇది వరకే హద్దులు నిర్ధారించినట్లు రహస్యం బయట పడింది.

## గతంలోని సర్వే నంబర్స్ ఎఫ్ టీ ఎల్ లో ఇప్పుడు లేవంటున్న ఇరిగేషన్!

గతంలో ఎఫ్ టీ ఎల్ నిర్ధారణలో వచ్చిన పలు సర్వే నంబర్స్ నేడు ఎఫ్ టీ ఎల్ పరిధిలోకి రాకుండా హద్దులను మార్చే ప్రయత్నం ఇరిగేషన్ అధికారులు చేస్తున్నారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.చెరువు ఆక్రమణపై ఇటీవల మీడియా పెద్ద ఎత్తున దృష్టి సారించడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖలను ప్రభావితం చేస్తున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీ ఆర్ ఎస్, బీజేపీ లకు చెందిన పలువురి భూములు ఎఫ్ టీ ఎల్ లో పరిధిలో ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. అన్నీ పార్టీల నాయకులు ఈ చెరువులో ప్రత్యక్షంగా, పరోక్షంగా పెట్టుబడులు పెట్టడంతో ఏ పార్టీ వారు కూడా ఈ చెరువు ఆక్రమణలపై నోరుమెదపడం లేదు. చెరువు కబ్జా పై పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలు అసలే చేయడం లేదు.ఏదైనా అంశం దొరికితే వెంటనే రాజకీయ లబ్ధి కోసం గొంతు చించుకునే నాయకులు ఈ విషయంలో మిన్నకుండి పోవడం చెరువు కబ్జాలో వారి రాజనీతినికి అద్దం పడుతోంది. రాజకీయ నాయకులు స్వయంగా మత్స్యకారులు, రైతుల గొంతు నొక్కుతున్నట్లు స్పష్టంగా అర్ధమవుతోంది.

## ఎమ్మెల్యే మాట నిలబెట్టుకునేనా?

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నవంబర్ లో స్థానిక ఐబీ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో " చెరువు చెరువులాగే ఉండాలి, రోడ్డు రోడ్డు లాగే ఉండాలన్నారు. అంతేకాకుండా చెరువు ఆక్రమణలో తన స్వంత పార్టీ వారు ఉంటే కూడా సహించేది లేదని చెప్పుకొచ్చారు కానీ ఇంతవరకు ఎమ్మెల్యే ఇటిక్యాల చెరువు కబ్జాలపై నోరు విప్పకపోవడం ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్ విషయంలో కొందరి ద్వారా డబ్బులు ముట్టాయని ప్రెస్ మీట్ లో వెల్లడించడం గమనార్హం". కొందరు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల భూ కబ్జాల నిర్వాకంతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు చెరువు విషయంలో సంకట పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం. ముఖ్యంగా అసెంబ్లీ ఎలక్షన్స్ కు ముందు, ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత చేరిన కొందరు నాయకుల వలన ఎమ్మెల్యే చెరువు పరిరక్షణ విషయంలో సంధిగ్ధ పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు పేర్లు బయటకు చెప్పని ఆ పార్టీ నాయకులే ఆరోపిస్తున్నారు. ఎఫ్ టీ ఎల్, బఫర్ పరిధిలోని భూములకు ఇరిగేషన్, మున్సిపల్ శాఖ ల నుంచి ఎన్ ఓ సీ లు ఎలా వచ్చాయో, వాటిని అధికారులు బహిర్గతం చేయడానికి ఎందుకు భయపడుతున్నారో ఆ వాస్తవాలు వెల్లడించాలని మత్స్యకారులు, చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్ఓసీల కోసమేనా సర్వే నంబర్స్‌ను తొలగించడం?

ఎన్ ఓ సీ (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ) ల కోసమే చెరువు ఎఫ్ టీ ఎల్ పరిధిలోకి వస్తున్న కొన్ని సర్వే నంబర్స్ ను ప్రణాళిక బద్ధంగా తొలగిస్తున్నట్లు అంటే ఎఫ్ టీ ఎల్ హద్దులు చెరువు లోపలికి ఉన్నాయని ఫలానా సర్వే నంబర్స్ దాని పరిధిలోకి రావడంలేదని ఇరిగేషన్ శాఖ ఎఫ్ టీ ఎల్ ను ఫిక్స్ చేస్తోందని మత్స్యకారులు, చెరువు పరిరక్షణ సమితి సభ్యులు అప్పట్లోనే ప్రెస్ మీట్ లో వెల్లడించారు. ఒకసారి ఎన్ ఓ సీ వస్తే ఆ తర్వాత భూములను నిరభ్యంతరంగా అమ్ముకోవచ్చు అనేది రియల్ ఎస్టేట్ వ్యాపారుల పథకం.

### ఎఫ్ టీ ఎల్ హద్దులపై అనుమానాలున్నాయి.
### -సప్ప రవి, చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్



ఇటీవల ఇరిగేషన్ అధికారులు నిర్ధారించిన ఎఫ్ టీ ఎల్ హద్దులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరేలా ఉన్నాయి. గతంలో ఇరిగేషన్ అధికారులు ఎఫ్ టీ ఎల్ పరిధిలోని భూముల సర్వే నంబర్స్ ను ప్రకటించి ఇప్పుడు వాటిలో కొన్ని సర్వే నంబర్స్ ఎఫ్ టీ ఎల్ పరిధిలో లేవని ఎలా రెండు రకాల మాటలు మాట్లాడుతారు? మత్స్యకారులను, రైతులను ఇరిగేషన్ అధికారులు మోసం చేస్తున్నారు. వంద ఎకరాల చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారంతో కబ్జా చేస్తున్నాం ఎమ్మెల్యే, కలెక్టర్ న్యాయం ఎందుకు న్యాయం చేయడం లేదో వారికే తెలియాలి.

### సర్వే నంబర్స్ కు ఎన్ ఓ సీ లు ఎలా ఇస్తున్నారు?
### ..ధర్మాజీ శ్రీకాంత్, మత్స్యకారుడు



ఎఫ్ టీ ఎల్ పరిధిలోని సర్వే నంబర్స్ కు ఇరిగేషన్, మున్సిపల్ శాఖల నుంచి ఎన్ ఓ సీ లు ఎలా ఇస్తున్నారు? అధికారులు లంచాలకు మరిగి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా నిలుస్తున్నారు. ఎఫ్ టీ ఎల్ హద్దులు సక్రమంగా నిర్ధారిస్తే ఎన్నో అవకతవకలు బయట పడుతాయి. ఎమ్మెల్యే, కలెక్టర్ లు చెప్పిన కూడా మట్టిని ఇప్పటికీ ఎందుకు తొలగిస్తాలేరో అధికారులు లంచగొండులని అర్ధం అవుతుంది.

---

# పేద ప్రజల వ్యతిరేక ప్రభుత్వాలే కేంద్రంలో, రాష్ట్రంలో నడుస్తున్నవి : సిపిఎం.

**కాగజ్నగర్, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**



అడవుల నుండి ఆదివాసీలను తరిమివేసే కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం కుమురం భీం జిల్లాలో మాత్రం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 49 ని వ్యతిరేకిస్తూ గిరిజన సంఘాలు అఖిలపక్షాలు జేఏసీగా ఏర్పడి ఉద్యమిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది.నిజానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిల్లాలో అమాయక ప్రజలను గిరిజనులను మోసం చేయాలని చూస్తున్నారు. నల్లమల అడవులను యురేనియం మైనింగ్ పేరుతో కబ్జా చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేయలేదా?పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు అయినప్పటికీ అక్కడి నిర్వాసితులను, గిరిజన, గిరిజనేతర ప్రజలకు న్యాయం చేయకుండా నిరాకరించలేదా?పక్కనే ఉన్న ఛత్తీస్ గడ్ లో నాలుగున్నర లక్షల ఎకరాల హస్డే జంగల్ ను ఆదానికి ఇచ్చింది అక్కడి బిజెపి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాదా?ఎంఎల్ఏ హరీష్ బాబు వీటి గురించి కూడా మాట్లాడితే బాగుంటుంది.టైగర్ కారిడార్ గురించి ఒక్కరోజైనా ఢిల్లీలో ధర్నా చేయగలరా? హైదరాబాదులో ధర్నా చేయగలరా? ఎమ్మెల్యే కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న సంగతి మర్చిపోయి మాట్లాడుతున్నారు.బిజెపి, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు దీనికి బాధ్యత వహించాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్రానికి లొంగిపోకుండా ప్రజల కోసం నిలబడాలి లేకుంటే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదు.కుమురం భీం జిల్లా ప్రజలారా... టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ జీవో 49నీ ఉపసంహరించుకునే వరకు పోరాటానికి సిద్ధం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ప్రజలకువిజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం. పార్టీ జిల్లా కార్యదర్శి కుషన.రాజన్న.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్. కోట. శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్ ఉన్నారు.